# గౌతమ్

బ్రహ్మదేవుడు అహల్యను సృష్టించాడు సృష్టిచేయటంలో అప్పటికాయనకి చేయితిరిగింది ఒక్కొక్క స్పెసిమన్ సృష్టించినప్పుడల్లా అందులో మగజాతినే అందంగా వుండేట్టు సృష్టి చేశాడు. మగసింహానికే జూలు, కోడి పుంజుకే జూటం, పెట్టకి వుండదు మగనెమలికే పింఛం జూటం. ఆడనెమలి అంత అందంగాను వుండదు. పింఛమూ వుండదు మగగుఱ్ఱమే అందంగావుంటుంది అయితే మానవులను సృష్టించేప్పుడు బ్రహ్మదేముడు ప్లేటుమార్చాడు. ఆడజాతినే అందంగా ఆకర్షవంతంగా సృష్టించాడు అందుకే వారిని ఫెయిర్ సెక్స అనీ భార్యను. బెటర్‌హాఫ్ అనీ అంటారు. సున్నితమైనవీ ఆకర్షించేవీ తీసుకుని అహల్యను సృష్టించాడు. అహల్యముద్దుగా, బొద్దుగా గారంగా పెరిగి అందంగా తయారైంది. ఆమెకు పెళ్ళీడొచ్చింది వరునిపెతకొని బ్రహ్మ.

అహల్య అంటే న + అహల్య = అహల్య నతత్పురుషసమాసం అంటేదున్నని భూమి స్వేచ్ఛగా సుందరంగా సహజంగా సారవంతమైన భూమి. మాగాని భూమి అని అర్థం రెండోఅర్థం స్వేచ్ఛగాసుందరంగా పెరిగిన ప్రకృతి అని. అంటే అప్పటికింకా అడవులు కొట్టె అలవాటు లేదు. అడవులలో ఆటవీ సంపద మీద జీవిస్తూ. చెట్ల నీడన, చెట్లుకొమ్మలమీద మంచెలుకట్టి జీవించేవారు.

బ్రహ్మదేముడు బాగా ఆలోచించి ఒక యేర్పాటుచేశాడు అది సారవంతమైన భూమి యివ్వటానికి అని అర్థం తీసుకున్నా సరిపోతుంది సుందరమైన ఫలమిచ్చే అడవిని యివ్వదల చాడన్నా సరిపోతుంది. లేదా అందమైన వయసులో వున్న స్త్రీనివ్వదలచాడన్నా సరిపోతుంది.

పెళ్లీడొచ్చిన పిల్లవున్నది. కావల్సినవారు. వచ్చి తమ శ్రైడెన్ని యల్ప చూపి అడగచ్చు అని వార్తా ప్రసారం దూర దర్శిని మీద చేశాడు.

సూటర్స్ వచ్చే దోవలో ఒక యేరున్నది. దాన్ని దాటాలి. దిగినడిచి వెళ్లచ్చు. బల్లకట్టు అవసరంలేదు. ఒడ్డున ఒక మనిషిని పెట్టాడు బ్రహ్మయ్య. వాడు పండితుడు. ఆపండి తునికి తమ అర్హతలు చూపి, యేటిలో దిగాలి. పండితునిపేరు యూతుధాని. సూక్ష్మగ్రాహి అని అర్ధం.

వచ్చే సూటర్స్ వస్తున్నారు అర్హతలు చెపుతున్నారు. యూతుధానికే నచ్చలేదు. అనుమతి లేనిదీ యేటిలోనడిచి ఆపల్లి ఒడ్డుకి వెళ్ళలేరు. ఊబి వుంటుంది. దిగబడిపోతారు.

ఇంద్రుడు వచ్చాడు, బాగానేవున్నాయి అర్హతలు అనుకుని పండితుడు పోనిచ్చాడ, కాని బ్రహ్మదేముడు మరొక జటిల సమస్య యిచ్చి పరిష్కరించమన్నాడు నవ్వుతూ చెప్పాడు. మూడు సార్లు భూప్రదక్షిణం చేసి రావాలి.

ఇందుని తరువాత వచ్చినవాడు గౌదమ పండితుడ డగంగానే, నిర్భయంగా, జంకు లేకండా అర్హతలు చెప్పాడు గౌదమ.

నేను అవులను, స్త్రీలనీ భూమినీ వేదాలనూ కాపాడ గలవాడను. అదే నాపేరు కర్ధం

పండితుడు సంతోషించి పోనిచ్చాడు.

బ్రహ్మ యింద్రునికి టోకరావేశాడు గౌదమే నీచూపి. అర్హతలు వినీ, మూడు సార్లు భూప్రదక్షిణం చేసిరావాలి, మీయిద్దరిలో యెవరు ముందురాగలిగితే వారికి అహల్యనిస్తాను అని నవ్వాడు.

వ్యావహారికంగా చూస్తే బ్రహ్మలౌక్యం వుపయోగించా డని తెలుతుంది. ఇంద్రునికి భూమి వున్నది దానిపేరు స్వర్గ సీమ భార్యఒవున్నాది ఆమే ఇంద్రాణి ఇంకా అప్సర స్త్రీ లున్నారు. అత్యాశతో వచ్చాడని బ్రహ్మ యీ పనిచేశాడు,

గౌదమ బ్రహ్మచారి, భూమిలేదు, అందరినీ ఆదుకుంటూ వుంటాడని పెరు తెచ్చుకున్నాడు, విద్యావ్యాప్తి చేస్తున్నాడు, సత్త్వగుణ ప్రధానుడు తన అర్హతలు చూపి ఆశించివచ్చాడు,

భూప్రదక్షిణం కారుర్యాలీలాగా సమర్థతను వెల్లడిస్తుంది.

ఉద్యోగాలకి యింటర్వ్యూలు పెట్టినా, ఉద్యోగం యెవర్ని వరిస్తుందో ముందే నిర్ణయింపబడి వుంటుంది ట- ఇక్కడా అంతే.

ఇంద్రుడు ఐరావత మెక్కిబయలు దేరాడు.

గౌతముడు పార్వతీపరమేశ్వరులను ధ్యానించి పూజించి వారి విగ్రహాలచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేసి మొక్కి, బ్రహ్మయెదుటికి వచ్చి నిలబడ్డాడు.

తనకు ముందుగా పోతూ కనబడే గౌదమను చూసినా, ఇంద్రునికి అందులోని ట్రిక్కుతెలియలేదు. తీరావచ్చి చూస్తే

గౌదమ బ్రహ్మయెదుట వున్నాడు. మునులూ, ఋషులూ దీవించి పెళ్ళికొడుకును చేసి వివాహ వేదికమీద కూచోబెట్టారు.

తరవాత కథ తెలిసిందే అనవసరం గూడాను.

మనహీరో తనపేరును లలితంగా గౌతమ్‌గా మార్చి పెట్టుకున్నాడు.

గౌతమ్ వుద్యోగం పురుషలక్షణం అని వుద్యోగం చేయాలని గౌతమ్ పెద్ద చదువే చదివాడు. ప్రపంచ జ్ఞానంకోసం, పత్రికలు, పిట్టకథలు, నవలలూ నాటకాలు, వ్యాఖ్యానాలూ, వ్యాసాలూ, బాలసాహిత్యం, వచనకవిత, అభ్యుదయ రచనలు విప్లవగీతాలూ చదివాడు. వీటితోపాటు యింటి సభ్యులనూ బయటి వారినీ గూడా స్టడీ చేశాడు.

అగ్రజుని స్టడీ చేస్తే సజ్జనుడు అని తేలిందంతే అనుజును స్టడీచేస్తే నిషేధింపబడిన సారస్వతం రహస్యంగా సంపాయించి చదువుతూ, యింటికి ముప్పుతెచ్చే ఆలోచనలు చేస్తూ, ప్రమాదకరమైన స్నేహాలు మానటంలేదు.

తండ్రిని పరిశీలిస్తే పొదు పరిగాదు. దర్పం చాలా వున్నది. విచక్షణ తక్కువ. బిడ్డలంటే ప్రేమెగాని వారిని అదుపు చేయడు.

తల్లికియిగో. మూర్ఖత్వం, పట్టుదలడంబం చెప్పేది అర్థం చేసుకోవాలని వుండదు.

ఇరుగు పొరుగు యువకులు, టెర్రరిస్టూలుక్స్ట్రీమిస్టూ నక్సల్లూ అయి, అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు వారిని పట్టవచ్చి

లా అండ్ ఆర్డర్ శాఖ, చేతికిచిక్కినవారినిపట్టుకెళ్ళి, హింసించి, వారిపుత్రులెక్కడున్నారో చెప్ప మన్నారు,

తెలియదు, అని మొత్తుకున్నా వినక, హింసించారు ఇన్ఫర్మేషన్ లభించక వారిని వదిలేశారు. కాని, కటకటాల వెనక అనుభవించిన అనాచారం వల్ల, భయపడిపోయి కులం నిలుపుకోవాలని ప్రాయశ్చిత్తం చేయించు కున్నారు, శక్తి మేరకు అన్నదానం చేశారు డబ్బు వదిలిపోయింది కులం దక్కింది.

తన తమ్ముడు, యింటికి వచ్చి అందగానే పెద్ద మనుషుల్ని, న్యాయవేత్తలనీ, కుర్చీల్లోకూచోమని. గౌతమ్, వైట్ పేపర్ యెదుటపుంచి సంతకం చేయమన్నాడు తమ్ముడిని తాను ముందు సంతకం చేశాడు ధైర్యంగా.

ఇల్లు పొలమూ తమతండ్రి కష్టార్జితం. పిత్రార్జితంకాదు తండ్రియిస్తేనే మాకు చెందును. లేకపోతే చెందదు. ఈ ఆస్తి మాతల్లికి చెందుతుంది. ఆమె యిస్తేనే మాకు చెందును మేము యింటిమీదా భూమిమీదా హక్కువదులు తున్నాము మామూల కంగా మాతల్లి దండ్రులు, అపాయంలో చిక్కుకోరాదనీ, క్లిష్ట సమస్యలెదుర్కోరాదనీ, అగౌరవం పాలుకారాదనీ మా ఆశయము మాతల్లిగారు తమ యిష్టాను సారమూ, తమ సంతానంలో, యెవరికి ఆస్తిదఖలు పరచాలని వున్నదో, వారికి వ్రాసి యివ్వచ్చు- తండ్రిగారి తరవాత ఆస్తికివారసురాలు తల్లిగారే ఇది మా యిష్టతమీదే వ్రాసియిస్తున్నాము సాక్షులు న్నారు బలవంత మేమీలేదు వృద్ధులైన, యిరుగుపొరుగు తల్లి

దండ్రుల అవస్థలూ అవమానాలూ చూసి యిలా శిక్షనిస్తు కున్నాము.

తమ్ముడు తటపటాయించాడు చిరుకోపము వచ్చింది సాక్షులూ న్యాయవాదులూ వంతకాలు చేసి మందహాసం చేశారు వెళ్ళిపోయారు.

అందరినీ వెళ్ళనిచ్చి తమ్ముడు అడిగాడు

యేమిటి నీవుద్దేశం?

దానికి [redacted]తమ్ శాంతంగానవ్వుతూ సమాధానమిచ్చాడు, నువ్వు మారువేషాలు వేసి, యెవరెవర్ని తెచ్చి లోపల దాస్తున్నావో యీచుట్టుపట్ల అందరికీ తెలిసి పోతున్నది, రక్షణ శాఖకి వాళ్లే టిప్ యిస్తున్నారు అన్నికోట్స్ మనీ, తల్లిదండ్రులను హింసలపాలు చేయమనీ యేశద్యమం బోధిస్తున్నదీ? యేమతం చెప్తున్నదీ? నేను చదివి తెలుసుకోవాలి నువ్వు వస్తే అమ్మానాన్నా నిన్ను గెంటేయటంలేదే? వాళ్ళను వాళ్ళ స్వంత యింటినుంచి తరిమేస్తావా? నీవుద్యమం పేరేమిటి? దాని గుర్తేమిటి మీఆశయం ఏమిటి? చెప్పు నేను గూడా సభ్యుడినౌతాను.

తమ్ముడు మారు మాటలేక చరచరా వెళ్ళిపోయాడు.

ఆవదల్లో కేసుల్లో యిరుక్కుని తనతో మొరపెట్టుకున్న గోలుగోలున యేడ్చిన సహ వుద్యోగుల, వుద్యోగినుల, ఆర్తి తీర్చి బడ్డున బడేయటం హాబీ అయింది గౌతమ్‌కి, సమల్పతా వచ్చింది. కొంతమంది తమ బిడ్డలను పెద్ద చదువులు చదివిం

చాలని వున్నా బాతగావటంలేదు. కోరికతీరటంలేదు. వ్యధ కలిగి గౌతమ్‌ని ఆశ్రయించారు.

యేమి చేయమంటారు?

ట్యూషన్ పెట్టాలి. కోచింగ్ సెంటర్‌కి పంపాలి. యెటువంటి స్నేహాలు చేస్తున్నారో తెలుసుకోవాలి ఆ స్నేహాలు మాన్పించాలి. సినిమాలూ, దూరదర్శిని వీడియోలూ. క్లబ్బులూ మాన్పించాలి. అందనియరాదు మీరసలు మొదటినించీ బిడ్డలమీద ఒకన్నూరచి భద్రతలు తీసుకోలేదు అలివిగాకుండా అయినప్పుడు నాదగ్గిరకొస్తున్నారు సంపూర్ణంగా వాళ్ళబాధ్యత నాకప్పగించాలి. మీకు నామీద నమ్మకం లేదై పాయె పైకి ఫార్మల్‌గా దణ్ణం పెడతారు, అన్నాడు గౌతమ్

మా పొరపాటు తెలిసింది. గౌతమ్ బాబూ ఇంకయిప్పుడు వల్లకాదని తెలిసింది పూర్తిగా మీకిస్తాము అని లేచారు మీరు చెప్పినట్టు బాధ్యతులు

ఇలాటి వాటిల్లో ఘటికుడైనాడు గౌతమ్ వేదపాఠశాలలో చదివే పేదవిద్యార్థులకు హారాలు తేలిగ్గా చూపించి వారి యిబ్బందులు తొలగించాడు గౌతమ్, కాని యేదోవెలితి. కొన్ని యిబ్బందులూ కొరత అశాంతీ కలిగింది బాగా ఆలోచించి ఒక స్త్రీని తెచ్చుకోవాలని నిశ్చయించుకున్నాడు గౌతమ్.

బ్రహ్మయ్య కూతురు అహల్య చదువుతున్నది అహల్యను స్టడీచేస్తే. ఆమె ప్రాస్పెక్టస్ కార్డు చూస్తే. మంచి ఆశయాలున్న. మంచి అభిరుచులున్న అమ్మాయి అని తెలిసింది. శ్రద్ధా భక్తీ వున్నాయి హైథింకింగ్

భూమిని సాగు చేసట్టు. అహల్యలో ఆశలు రేపి మాలిమి చేసుకున్నాడు గౌతమ్ అహల్య సుముఖురాలైంది, గౌతమ్ గురించి వినే వున్నది.

తల్లి దండ్రుల దగ్గరకి తీసికెళ్ళాడు. ఆమెయోగ్యత చెప్పాడు. వాళ్ళకర్థమైందిగానీ, మరీ అంత చక్కని పిల్ల యెందుకూ? సంసారపక్షంగా వుండేచాలదూ? గౌతమ్ కన్న పెద్దదాల్లే కనపడుతున్నది, అనుకుని అబ్జక్షన్స్ వేరేమాటల్లో చెప్పారు.

వీళ్ళూలోకంతో పాటేసే! అనుకున్నాడు గౌతమ్. అహల్యను న్ను వదలదలచలేదు. ఆమెను ఆమె సహాధ్యాయులబారి నుండి కాపాడాల్సివచ్చింది. ఆమెను తప్పించాలనీ, డిగ్రీరాకుండా చేయాలనీ చూస్తున్నారు. మళ్లా యింటికి వెళ్లాడు గౌతమ్

అహల్య నన్ను సజ్జనుడననీ. కాపాడగల వాడిననీ నమ్మింది ఆమె తండ్రి బ్రహ్మయ్య నాకు ధారపోశాడు. ఆమె వల్ల మీకెటువంటి బాధలూరావు. అని తల్లిదండ్రులకి చెప్పి నమస్కారం చేసి వెళ్ళిపోయాడు,

ఇంట్లో అహల్య ఆమె బిడ్డలూ తిరుగుతుంటే యెంతో ఆనందంకలిగింది గౌతమ్‌కి అహల్యకు కొంత స్వేచ్ఛ ఇచ్చాడు

అహల్యకు కోరికలు ప్రబలినై ప్రలోభాలకులోనైంది.

ఇదిలా ఔతుందనుకోలేదే దీన్ని దిద్దుకు రావటమెట్లా? కట్టడిలో పెడితే మంచిదా? అని ఆలోచించాడు గౌతమ్,

అహల్యా! అని నవ్వుతూపిలిచాడు, యెదుటికి వచ్చి నిలబడింది అహల్య

నువ్వు మితి మీరిన స్వేచ్ఛను వాడుకుంటున్నావు గర్వ పడుతున్నావు. కొంత తగ్గించనా? నా సాటి వుద్యోగుల యిళ్లకు వేళాపాళా లేకుండా వెళ్తున్నావు. ఒకే పేటలో వున్నామనుకో ఉద్యోగుల భార్యల చిత్తవృత్తి నీకు తెలియదు. నిన్ను హత్యా నేరంలో యిరికించగలరు. లేదా ప్రతీ స్త్రీకి దానికి తగ్గ విలువ వుంటుంది అని నీ ఆశ తీరుస్తామని ప్రలోభానికి గురి అయేట్టు చేస్తారు. నువ్వు వారికి, లొంగేటున్నావు, నేను, మన పెళ్లినాడు మీ నాన్నకు వాగ్దానం చేశాను. రెండుసార్లు నా కూతు క్షమించు, అని వాగ్దానం తీసుకున్నాడు మీనాన్న. అప్పుడే ఒకసారై పోయింది యింక నువ్వు నిన్ను కంట్రోల్ చేసుకో. మనసును అదుపులో పెట్టు ప్రలోభానికి గురి కాకు. వాళ్ళు నీ ఆశ తీర్చ లేరు. అసలు నీ వాక్కోరికను మూసుకోటం మంచిది. రచయిత్రిగా నీకు గుర్తింపు రాకపోతేనేం మునిగిపోయిందేమీ లేదు. డబ్బు చేయిజారనీకు, నీకు ప్రథమ బహుమతీ యివ్వరు. దాని వెనక చాలా వ్యవహారమున్నది- నీకు వార్నింగ్ యిచ్చాను నా సంగతి నీకు తెలుసు, అన్నాడు.

అహల్య వెలవెలబోయింది. నాది చాలా చిన్న కోరిక తీర్చుకోవాలా? మీరు కలగజేసుకోటంలేదు. నా కోరిక నేనూ తీర్చుకోవద్దా? తీర్చుకోరాదా? పట్టిబొమ్మలాగా, మైనపు బొమ్మలాగా వుండాలా నేను మహేంద్రతో తిరగటంలేదే, ఆయన భార్య నాకు సాయపడతానన్నదీ. ఆమెతోనే తిరుగుతున్నాను యెంత కట్టుడినాకు వుద్యోగం చేస్తున్నా గౌరవమూ లేదు స్వేచ్ఛా లేదు అన్నది. నిలబడి, విడిన జుట్టు ముడేసుకున్నది.

అదుగో అహం పెరుగు తున్నదనే గుర్తుచేస్తున్నా నీ మాటలు అహంకారాన్ని వెల్లడిస్తున్నాయి. పైకి తనభార్యతో అహల్య తిరుగుతున్నట్టు లోకాన్ని నమ్మిస్తున్నాడు గా మహేంద్ర, వాడికే సంపాదకులూ తెలియదు, రాజపోషకులూ తెలియదు. కమిటీ వారూ తెలియదు. అంటున్నాడు గౌతమ్

అహల్య గౌతమ్ యెదుటినించి వెళ్ళిపోయింది.

ఫలక్నుమా ఎక్స్ప్రెస్ దిగి సూట్కేస్ పట్టుకుని, గేటు వద్దకు వచ్చేప్పటికి. పోలీసాఫీసర్ సిఐడి, ఇంటలిజెన్షియా యెదురు చూస్తూ నిలబడి విష్చేశారు,

గౌతమ్ తలవూపి ప్రతినమస్కారం చేసి. వారితో కలిసి బయటికినడిచి, జీప్ వరకు నడిచాడు. జీప్లోయెక్కారు జీప్ స్టేషన్ ఆవరణ వదిలింది.

యేం పనిమీద వెళ్లారు గౌతమ్ బాబూ అని అడిగాడు ఆఫీసర్ మునిసామినాయుడు.

రెండ్రోజుల్నుంచీ మీకోసం యెదురుచూస్తున్నాం సార్ మహేంద్రకి యితరులచేత నమ్మబలికించి ప్రోత్సాహమిప్పించాము. యెర అహల్యాదేవే. ఆమెకులోతు తెలియదు. మేము తనిచపట్టుకోవాలి, అతను పట్టుబడాలి, లేట్ అవుతున్నది తప్పించుకోగలడు. మీరు మీసెన్ని యేమీ అనకండి. రాజకీయాలూ తెలియవు, కుటాకూహతమూ తెలియదు తెల్లనివన్నీ పాలనుకుంటారు అన్నాడురుషి చౌదరి.

రాజేంద్రి సి.ఐ.డి. ఆఫీసర్ మీరు వెళ్ళిన పనిసానుకూల మైందాసార్! అన్నాడు మర్యాదగా.

ఆ. ఆ. వేదపాఠశాలా ప్రిన్స్‌పాల్ తోనూ ప్రైవేట్ కాలేజ్ ప్రిన్స్‌పాల్‌తోను శుష్కప్రియాలు పలకనా! ఆశతో యెదురు చూసేవారికి శూన్యహస్తాలు చూపనా? వారికి గ్రాంట్సు తెప్పించి పచ్చేప్పటికి ఆలస్యమైంది, నిన్న నేరావాల్సింది. ఆపాఠశాలలు యెంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయో రిపోర్ట్సు చూసి స్వయంగా చెప్పాల్సివచ్చింది.

తక్కిన ఆఫీసర్సు యెవోయితర విషయాలు మాట్లాడారు జీవుకుడుపకి సరిగా వినరావటంలేదు.

తెలతెలవారుతున్నది అయిదుగంటలకి జీప్ బంగ్లాముం దాగింది. ముందుభాగంలో చివరి సీటులోషన్న గౌతమ్ దూకె శాడు, అరడుగుల విగ్రహం చువ్వలాగావుంటాడు, సివిలియన్ దుస్తులు, ఆయన సూట్‌కేస్ పట్టుకుని, మరొక ఆఫీసర్ వెనక వేపునించి దిగాడు. తక్కినవారు దిగారు. వారు ఫుల్‌సూట్సులో పున్నారు, తాపీగానడిచారు.

లైటువెలుగుతున్నది. యెదురుగా వరండా మెట్ల మీద, మహేంద్రి వీరిని చూచి నిలబడిపోయాడు, పాలిపోయిన మొహం చెమటలు పట్టినలాల్పీ. చెరిగినక్రావుగాలికి కదలాడే పట్టుధోవతీ జరీ అంచుంది మెడలో గొలుసు, వేలికితవ్వల వుంగరం మెరుస్తున్నది చేతికి రిస్టువాచీ పెదిమలు తడుపు కులటున్నాడు కళ్లలోభయం, బొద్దుగా, బలంగా, పొడుగ్గా పున్నాడు నల్లని కాపునించి రెండుమూరు వెంట్రుకలు మొహం మీద పడుతున్నాయి గుండెలదురుతున్నాయి. ఆఫీసర్లు నవ్వు

తూర్ణనిదానంగా వెళ్ళి, అరెస్టువారంటు చూపి చేయి జావ మన్నాడు అరదండాల మెరిసిపై.

వెనకవాకిలి వద్దకువచ్చిన అహల్య, యేమీ అర్థంగాక, అయోమయంగా చూస్తూనడిచివచ్చింది. గౌతమ్నిగుండెల మీద వాలింది జుట్టుముడివీడి వెన్ను కప్పింది. చేతులు పట్టు తప్పి, వటుత్వం కోల్పోయి జారి, అహల్య గౌతమ్ పాదాలకి తలఆన్చి పడిపోయింది. స్పృహ కోల్పోయింది.

ఇతర ఆఫీసర్లు బంగాలోకి పోయిసోదా చేశారు- అయిదు నిమిషాల్లో మరోజీప్‌వచ్చింది బలగం దిగారు-

"ఇంద్రా! అన్నాడు. గౌతమ్.

ఇంద్రుడు తలవంచుకున్నాడు

నువ్వు పేరుమార్చుకున్నా నీస్వభావం మీరలేదు, మార్చుకోమని చెప్పాను, నీమంచికే చెప్పాను మోసం గుర్తించలేని వారిని మోసగించకు అని చెప్పాను- ప్రతిదానిలోనూ నీతి వున్నది- అంటున్నాడు.

లోపలికెళ్ళిన సిబ్బంది బయటికి వచ్చింది డబ్బున్న రెండు సూట్‌కేసులూ రక్తపుమరకలైన దుస్తులున్న చిన్న సూట్‌కేస్ తెచ్చి, కిందపరచి తాళం తీసి మూతలు పైకెత్తారు. గోలుసులాగా వున్నదానిని లాగి లోపలిభారతిని చూసారు ఖరీదైన బొత్తాలువుత్తరీయం కనిపించాయి మూసేసి, పెట్టెలు పట్టుకులేచారు-

ఈ లోపల దాసి వచ్చింది చల్లని నీళ్లుతెచ్చి అహల్య మొహాన చల్లింది అహల్యకి తెలివచ్చి కళ్లు విప్పుతుండగా పెట్టెలు మూస్తున్నారు- లోపలివి అహల్య కంటబడినై-

రోదిస్తూ అన్నది- అడబ్బెక్కడిదో నాకు తెలియదు- దానిలో నూట్లూడుస్తులూ వున్నాయన్నాడు మరోటి నా బీరువాలో కెట్లావెళ్లిందో గూడా తెలియదు నాయింట్లోనే నన్న గౌరవం పాలు చేయగలరని వూహించలేక పోయినాను, తెలివి తక్కువ దానిని ప్రైజు లిచ్చేవారికి మీతో పనిబడిందనీ. వారు మీతో యెక్స్‌ప్రెస్‌లో వస్తున్నారని చెప్పతున్నాడు నాపెళ్ళికి ముందునించే మహేంద్ర తెలుసు గనక నమ్మాను- పేరుతెచ్చుకోవాలని ఆశించానే తప్ప నేనింకేమీ కోరలేదు- బహుమతి ధనం తనకే యిచ్చేస్తానంటున్నాను అధికారం కోరలేదు దేనికీ జనరల్ సెక్రెటరీ కావాలనుకోలేదు చందాదారులుగా స్త్రీలను చేర్చానంతే స్త్రీనిహత్యచేయగలరని తెలియక సభ్యురాలిని అయాను సురసేవించి వచ్చాడేమో- తన రహస్యం దాచమని వేడుకుంటూ బహుమతీ తప్పక వస్తుందంటే వింటు నాన్ను సింఘానా సహాధ్యాయి అదీసూచించిందిగానీ దానినీ లెక్కచేయలేదు. జీప్‌చప్పుడు విని బయటికి నడిచాడు యింద్ర అని శోకించింది అహల్య,

ఆపీసర్లు దోషనితీసుకుని పెట్టెలు తీసుకుని వెళ్ళిపోయారు దాసి తీసి కెళ్ళి అహల్య చేత స్నానం చేయించింది.

గౌతమ్ లోపలికి వెళ్ళిసోఫాలో కూచున్నాడు ఆలోచించాడు. స్నానంచేసి దుస్తులు మార్చుకునివచ్చి కూచున్నాడు దినపత్రికచ స్తేచూస్తున్నాడు.

తడితల నుండి జుట్టు చివర నీటిబొట్లు రాలుతున్నాయి. పొడి చీరా రవికతో వచ్చింది అహల్య. పండురసం గ్లాసు యెదురుగా బల్లమీదుంచింది. బాగా తెల్లవారింది. నేల మీదకూచున్నది. జుట్టు నేలకాని నీటిచుక్కలు నేలనుతడుపుతున్నాయి

నాకువివరాలు తెలియవు దాసి చెప్పిందివ్వాడే హత్య జరిగిందనీ, దాక్కోటానికి వచ్చాడనీ చెప్పింది. ధనమూ లంచమివ్వాలనే తెచ్చాడట నన్ను గూడా బోనులో నిలబెడతారా? మీమాటలకు విలువ కట్టాను కాను. అని కూచోలేక నేలమీద పడి విలపిస్తున్నది.

ఇక్కడ రక్షణ లభిస్తుందని, నాభవంతిని సోదా చేయరనీ, అనుమానించరనీ అనుకుని వచ్చాడు. నీకివ్వాడు నా మాటలలమీద గౌరవముంచాలని తెలిసింది, సదస్సులూ సమావేశాలూ, ఉపన్యాసాలూ, రచనలూ మానేయాలి అన్నీ ఒకటే. కీర్తి, ధనము కావాలి గ్లామర్ కావాలి. నాకు అసూయలేదు, అనుమానము లేదు అహల్య కీర్తికి మరోమార్గం చూద్దాం అని అహల్యను లేవదీశాడు గౌతమ్. తక్కినవని వారూ వచ్చారు. పిల్లలూ లేచారు. గదిలోకితీసికెళ్తుండగా, అహల్య అన్నది.

వద్దు వద్దు నాకింక దేనిమీదాలేదు అన్నీ మానేస్తా, రామ రామా! అంటూ పడివుంటా.

అపఖ్యాతి తెచ్చేవాడిని గౌరవిస్తున్నాననుకోలేదు సమయానికి గౌతమ్ రాబట్టి సరిపోయింది అనుకుని కళ్లుతుడుచుకున్నది.

విద్యాశాఖా మంత్రిగారిచే బాలికా పాఠశాల ప్రారంభోత్సవం చేయించాడు గౌతమ్, ప్రాథమిక విద్యగరపేబడిలో బాలికలకూ ఉపాధ్యాయినులకు స్వల్పాహరవిందు యిచ్చాడు, కొబ్బరి నీరు పాత్రలలో పోసి అందించారు. మొదట మంత్రిగారు ఇద్దరు పిల్లలకు పలకాబలపం యిచ్చారు. తర్వాత ఉపాధ్యాయినులు అందరికీపంచారు.

మంత్రిగారు నాలుగు మాటలు చెప్పారు.

అనికులాలవారూ. పనివారూ తమ పిల్లలను బడికిపెళ్ళమని ప్రోత్సహించి పంపాలి నిరక్షరాస్యత నిర్మూలనకి సాయపడాలి, అట్టిసాయం గూడా దేశఔన్నత్యానికి పనికివస్తుంది. బాలిబాలులు విద్యావంతులైతే దేశము భాగ్యవంతమౌతుంది మధ్యాన్న భోజన వసతి యేర్పాటు చేశాము

అందరూ చప్పట్లుకొట్టారు. మంత్రిగారు పూలదండలూ పుష్పగుచ్ఛాలూ వెనకసీటులో పెట్టించి తన అనుయాయులుతో కారులో వెళ్ళిపోయారు, గౌతమ్ కాలినడకన బయలుదేరాడు.

యెండ బాగా పైకి వచ్చి తీవ్రమైంది యెటునించో స్త్రీ ఆక్రందనం, దూషణ వినవచ్చినాయి గౌతమ్‌కి నిలబడి విన్నాడు శబ్దం వచ్చే వేపు నడిచాడు.

ఒక స్త్రీ కన్నీళ్లుజల జలా రాలుస్తూ చేతులాడిస్తూ తూలనాడుతున్నది. నేల మీద చిన్నబిడ్డ బిడ్డమీద బూట్‌పాదం రక్షకభటులు నిలబడివున్నారు.

చంపుకో పసికూనగొంతు మీద కాలేసి చంపుకో, పుణ్య మొస్తుంది నాకు తెలియదు మమ్మాటికీ తెలియదు వాడి తండ్రి యెక్కడదాక్కున్నాడో తెలియదు. నాకు చెప్పలేదు-నేను నాబిడ్డను, నాచేతులతో గొంతుపిసికి చంపలేక, బిడ్డ ఆకలికి అలమటించి శోషిల్లి యేడుపుమానితే చూస్తునించు న్నాను. త్వరగావంపేయ్. నన్ను గూడా చంపుషూట్ చేయి. నేను దేశద్రోహినేగాక సంఘ ద్రోహిని పార్టీకి విరుద్ధంగా పచారం చేస్తున్నాను. నన్ను చంపే అధికారం నీకున్నది ద్రోహి స్త్రీని చంపావని నీకు ప్రమోషనిస్తారు. పతకమిస్తారు. శౌర్యచక్రతెచ్చుకో. మాయిద్దరికష్టాలూ విరగడచేయి తిండేదీ? నిలువనీడయేదీ? యెవరు రానిస్తారూ? వీధిలోకి నెట్టారు. ఆకలివల్ల పొట్ట వెన్ను కంటుకున్నది, మాసిన పాతచీర, చిరిగినరవిక సంస్కారం లేని జుట్టు. మెళ్లోతాడూ మాసింది.

గౌతమ్ గుర్తించాడు తనతమ్ముడు తన హితోపదేశం పెడచెవిని బెట్టి, షద్యమం వుద్ధరిస్తున్నాననుకొని పెళ్లాడాడు. ఫోటోచూసి నవ్వాడు ఇటువంటి ఆపదవస్తుందనే సూచిం చాడు గౌతమ్ రానే వచ్చింది.

వచ్చి నిలబడ్డాడు గౌతమ్. రక్షకభటుడు బూట్‌పాదం తీసేశాడు. గౌతమ్ పిల్లవాడినెత్తి తల్లి కందించాడు, తర్జనితో ఒకయిల్లు చూపాడా తల్లికి.

అదుగో ఆలోగిలిలో నామిత్రుడున్నాడు నిర్భయంగా లోపలికి వెళ్ళచ్చు నీవెవరో చెప్పచ్చు తల్లీ! వాళ్లాదరిస్తారు-

ఇదుగోడబ్బు పాలుకొని పిల్లవాడికి పోయి. నువ్వు భోజనం చేయి

ఆస్త్రీ అందుకొని దణ్ణం పెటింది.

మరొకచోట యిల్లుచూసి, నిన్నూ నీ బిడ్డనూ తీసికెళ్లి అందులో వుంచుతాను అందాకా రెండు రోజులు వారింటో ఆశ్రయమిస్తారు- నేను వచ్చి తీసికెళ్తానని చెప్పచ్చు- అని వంపేశాడు.

భటులవేపుతిరిగాడు-

నాతమ్ముడూ, ఆమె భర్తా యెక్కడున్నదీ చెప్పమని గదూ. నిరాయుధురాలు, నిరాశ్రయ అయినస్త్రీని, అందు నా బిడ్డతల్లిని పట్టారు? నేను చూపుతా నాతమ్ముడిని- అరదండాలు తెచ్చారా అక్కడే అరెస్టుచేయాలి మరిచేరు డ్యూటీ మరిచేరు- పైఅధికారి చెప్పినది చేయాలి-

మంత్రించ బడినట్టు భటులు గౌతముని వెంటనడిటారు గమ్యం చేర్చాడు గౌతమ్ తలుపు తీయుమని మర్యాదగా పిలిచాడు, తలుపులు విడివడినాయి-

అడుగో నాతమ్ముడు! తమ్ముడా అన్నవచ్చాడు- అని పిలిచాడు-

మంచం మీదున్నతమ్ముడు లేవబోయాడు కళ్లులిప్పాలని చూశాడు సాధ్యంగాలేదు చేతులో సీసాకిందబడింది. అటు పక్కగావున్న స్త్రీలేచింది తడబడుతూ చీరసద్దుకున్నది మరొకస్త్రీతలుపు తీసినా అన్నీ సద్దుతుండగా నోట్లకట్టలు కిందబడ్డాయి-

గౌతమ్ నిదానంగా వెళ్లి తమ్ముడి మొహాన అతికివున్న మాస్క్ తీసేశాడు. వాడులేచి నిలబడాలని చూస్తూనేలకూలాడు.

పట్టపగలు తన దాయాది సోదరు డింతపాపానికిబడి గడతాడని భటుడనుకోలేదు. గోడవారగా నిలబడినది తవస్త్రి ఒణుకుతున్నది.

గౌతమ్ నిదానంగా వెళ్ళి పెట్టెతాళం వూడదీసి. మూత తీశాడు. విదేశీసరుకు, హషీష్ పొట్లాలు చిల్లరమూట గట్టబడి వున్న దిరుమాలాలో.

తన ప్రియురాలికి మంచి చీరలూ, చిన్న చిన్న నగలూ మంచితిండీ యెలా లభించాయో భటునికర్థమైంది,

యేదీ డ్యూటీ? అని నడిచాడు గౌతమ్ నిలబడివున్న వారిలో యిద్దరతని వెంట వెళ్ళారు.

మరోలోగిలివద్దకు తీసికెళ్ళి మెయిన్ గేట్‌తీశాడు గౌతమ్‌ని చూడగానే వాచ్‌మెన్ పరుగెత్తి వెనకవేపుకి జారు కున్నాడు.

ఇంట్లోనించి యేడుసూ బెదిరింపులూ వినబడుతున్నాయి. గౌతమ్ తలుపు తట్టాడు.

యెవరు? అని అధికారం వెల్లడయేగొంతు? "నేనే"

లోపల పెనగులాట. వెక్కిళ్ళు అడుగులచప్పుడు తలుపులు విడివడినాయి.

ముగ్గురూ లోపలికి నడిచారు.

వక్కగా పెద్దపడగ్గది. మంచాలున్నాయి అర్థచేతనంగా ఒక అసామీ, బట్టసరిగాదిద్దుకుంటున్నాడు. ఇద్దరుయువకులు

మత్తుతో తూలుతూ నిలబడలేక ఆడపిల్లల చీరలు లాగు తున్నారు పెనగులాడి విడివడి వచ్చి గౌతముని పాదాలముందు వాలారు ఆడపిల్లలు, తొలియవ్వనం తొంగిచూసింది.

యేడుస్తుగోడు పెల్లడించారు.

మోసపోయినాం బాబూ! వ్యభిచారగృహమని తెలి యక, పనులు చూపిస్తామంటే వచ్చాము పేర్లునమోదు చేయా లన్నారు. చిత్రసీమలోకి గూడా పంపగలమన్నారు. దాసీ పాత్రలన్నా యిప్పించకపోతారా అనే ఆశతోవచ్చాము, బాబూ యిప్పుడింక యింటి కెళ్ళేయోగ్యతగూడా లేదు, డబ్బూకోల్పో యినాము ఒక విధంగా దిక్కులెనట్టే కొంతచదివినట్టున్నది, డైలాగ్‌లాగా చెప్పింది_

రివటాకులాగావున్నది పెత్తకళ్ళు పెద్దజడ నకిలీనగలు కాసిని ప్లాస్టిక్‌పూలు జడపైన తలలో సీతా కోకచిలక బొమ్మ తలపిన్ను

గూడకట్టు దిద్దుకుంటున్నాది పిన్నాయనే అని గుర్తిం చాడు భటుడు-

అయువకులు తమ కజిన్సనని గుర్తించాడు రెండో భటుడు.

వీరిలో యెవరికి అరదండాలువేయాలో, యెవరిని అరెస్ట్‌చేయాలో నాకు తెలియదు. మీట్యూటీ మీరు చేయాలి అనివెళ్ళబోయాడు గౌతమ్,

గౌతమ్ బాబూ మమ్మల్ని గూడా తీసికెళ్లు ఆశకులోనై చిక్కుకబడ్డాము అనాథశరణాలయంలో చేర్చినా పనిచేసి చూపుతాడు అన్నారాడ పిల్లలు

గౌతమ్ వెనక్కుతిరిగి రమ్మనితలూపాడు.

గౌతమ్ ప్రాణమిత్రుడు న్యాయవేత్త బలరామ్.

బలరామ్! నువ్వు నేడు నీ సమర్థతచూపాలి నిర్దోషులను విడిపించాలి. అని నగరంలో జరిగిన మర్డర్ కేసు వివరాలు చెప్పాడు గౌతమ్.

కొన్నిరహస్యాలు బైటపడుతున్నాయని, రహస్యాలు తెలిసిన మనిషిని చంపి గుర్తించటానికి వీలులేకుండా దహనం చేస్తుండగా పల్లెకారులు చూసి పరుగెత్తుకొస్తుండగా హంతకులు పారిపోయినారు, దాన్ని పరిష్కరించటం కష్టమౌతుండగా మరోయిద్దరుమేధావులు పరిష్కారమార్గంచూపారు. అదివచ్చి యీనిర్దోషులను నేర్పుగా యిరికించారూ తమమీది నేరము వారిమీదికి నెట్టి వురితీయించాలని పథకంవేశారు. అప్పుడు తమ పేర్లు గూడా పైకి పొక్కపు. అని ఆశ, వారెట్లా నిర్దోషులో నేను నీకు విపులీకరిస్తా, ఇవిగో లాపాయింట్లు, అని వ్రాసిచూపాడు.

బలరామ్ వినిచదివాడు, చాలా పెద్దకథే గౌతమ్ ఒక దానికొకటి లంకెబడింది. స్త్రీలూ ఉన్నారిందులో ఇదిరెండు ముఠాలమధ్యజరిగిన ప్రచ్ఛన్నయుద్ధం లాగావున్నది. నేను వీరిని విడుదలచేయించి నీ ప్రశంస పొందాలి, తప్పదు. అని నవ్వాడు.

ఆవిధంగా మొత్తం నేరం బైటబడి నిర్దోషులు విడుదలైనారు. ప్రైవేట్‌రూమ్‌లో న్యాయాధిపతి గౌతముని ప్రశంసించాడు.

గౌతమ్! మీరు కలగజేసుకోకపోతే అనిరాపరాధులకు శిక్ష వేసేవాడినే. నన్ను హత్యాపాతకం చుట్టకునేది. అంతబల

మైనసాక్ష్యం యెలాతేగలిగారనేది అనూహ్యం దైవమూ ధర్మమూ మిన్న్యల్ని ప్రోత్సహించాయి. కలగజేసుకుని సత్యం వెల్లడయేట్లు చేయగలిగారు. అనిబుజం ఽట్టాడు.

గౌతము నవ్వి తలూపి శలవు పుచ్చుకున్నాడు,

మరునాడు విశ్రాంతి తీసుకుని, యింటి సంగతులువిని అహల్య పెట్టిన రుచికరమైన భోజనం కానిచ్చి, తాంబూలం అందిస్తే వేసుకుని, వాలుకుర్చీలో వాలడు గౌతము.

పోస్ట్! అనికేక వినబడింది,

లేచి వెళ్లాడు గౌతమ్ సంతకం చేసి పెద్దకవరందుకుని లోవలికొచ్చాడు కుర్చీలోవాలి కవరువూడదీశాడు ఉత్తరం విప్పాడు పెద్దదే

గౌతము!

నీపెళ్లినాడు, నీ అర్హతలు విన్నబ్రహ్మయ్య అర్హుడవనే తన కూతుర్ని యిచ్చాడు

నాసంతతి విద్యావంతులు కావాలని. నాసమస్యలు నీముందుంచితే, పెద్దమనసుతో పరిష్కరించావు. శ్రమ జీవులూ, వివేకవంతులూ కావాలని వారికి హితము చెప్పావు. కాని జీవనాధారానికి ఒకరుతిలోదకాలిస్తే. మామతో తగూ బెట్టుకుని, కారాగారానికి వెరవలేదొకడు, మామే తనకూతురు ఒంటరి దౌతుందని అల్లుని విడిపించాడు, వ్యజాశ్రియస్సు కోరే పుద్యమంతో సంబంధం పెట్టుకున్నాడు మరొకడు, ధనార్జనయం దాసక్తి లేనివాడై అలసుడైనా డొకడు. భార్యాలోలుడై నాడింకొకడు, ఆదాయమూ ఆర్జనకు మారాలు

చూపాల్సి వస్తున్నది. నేను చెప్పదలచుకున్నది. సంతతి మీద నేరాలు కాదు ఇరుగూ, పొరుగూ ప్రోద్బలంచేయగా, అత్తవారు పురెక్కించగా ఆస్తి భాగాలు పంచమని తగూలేవ దీశారు. తమ్ముని అత్తవారూ వత్తిడి తెస్తున్నారు. యెంత వస్తే అంతే యిమ్మని తొందరపడుతున్నారు, భూమిమీదరాబడి తరిగిపోయిందని దానిని అమ్మేయ మంటే తల్లి దండ్రుల కోరికపై అమ్మేశాను, అడబ్బు వారి కందజేశాను. వారు ఆ ధనాన్ని యాత్రలకూ వతాౖలకు వాడేసుకున్నారు. స్వాముల వారిని పూజించుకున్నారు. తండ్రిగారు దివగంతులైనప్పుడు నీవు సాయపడగా, చేయూతయివ్వగా, నేను ఆర్జించి నదీ కలిపి కర్మకాండలు యధావిధిగా చేయగలిగాను.

ఇంక యిల్లు ఒక్కటే ఆధారం తల్లి వృద్ధురాలు అయింది లేవలేదు. వైద్యం జరిగేట్లు చూస్తున్నాను. నిన్న పెద్దరగడ జరిగింది. నాకూ ఓపిక సన్నగిల్లింది. నచ్చచెప్పటం ఆసాధ్య మౌతున్నది ఇదొకజటిల సమస్యలాగా అయింది, దీనిని పరిష్కరించటానికి యీలేఖను తీగటపాగాభావించి, వెంటనే రావాల్సింది, యెదురు చూస్తూ వుంటాను.

అన్న
హరినారాయణ

ఉత్తరం మడిచి కవర్లోపెట్టేశాడు గౌతమ్, అహల్యా! అని కేకవేశాడు.

అహల్య చేయితుడుచుకుంటూ వచ్చింది.

నేను వెళ్ళి మాల్లిగారిని చూచి రావాలి కాసిని దుస్తులు పద్ది, సూట్‌కేస్ తీసుకురా రైలుకింకా వేళవున్నది, ఆఫీసర్

తెలిసినవాడే అని వాచీ చూచుకున్నాడు గౌతమ్.

ఒకమాసం వుంటారా అక్కడ, తల్లిగదా పోనీ ఆమె యిక్కడికే రావచ్చుగా. నేసేపజేయువని అనుమానమా? అలా అంటూ గౌతముని పాదాల వద్ద కూచుని కాలికి తల ఆన్చింది అహల్య.

యెప్పుడూ యెక్కడికో పోతూవుంటారు, నన్ను ఒంటరిగా వదలి వెళ్లద్దు అంటే వినిపించుకోరు మళ్లాయేం పొరపాటు జరుగుతుందో నని భయంగా వుంటుంది, పోని నన్నూ తీసి కెళ్లరాదూ? అని తలెత్తి గౌతముని కళ్లలోకి చూసింది,

వినోదంగా, జాలిగా, ప్రేమగా చూసి భార్యాతలనిమిరాడు గౌతమ్,

నువ్వు వచ్చి పరిష్కరించేదిగా దక్కడి వ్యవహారం అవసరముంటే నేను తీసి కెళ్ళనూ? నీకింకా బెదురువదల్లేదల్లే వున్నది. నీధర్మమే నిన్ను కాపాడుతుంది. దైవమేరక్ష, నీకు హాని తల పెట్టినవారు నష్టపోయి హానికిలోనైనారు. ఆవిషయం చాలామందికి అర్థమైంది. ప్రిలో భానికిలొంగకు ఇంకేమక్కల్లా నేను త్వరగావే వచ్చేస్తాము. మావమెందుకు? మూడురోజులు చాలా రాక్షసత్వం గెలవదు. మళ్లా వచ్చి అంతావివరంగా చెప్తా. అనిలేచాడు గౌతమ్.

యెవరెవరు తగాయిదా లేవదీశారో, జగడమాడారో, మూర్ఛించారో వారంతా పోగుబడి సభలో పాల్గొన్నారు. గంపెడాశ,

గౌతమ్ నవ్వుతూ సోఫాలో కూచునివున్నాడు. అందర్నీ చూచాడు అంతా చెవులు రిక్కించారు.

సరిగా వినండి మీకు పీటో అధికారమున్నది. మీరు చెప్పే తీర్పుకి నేనూ మాఅన్నా తల ఒగ్గుతాము.

మానాన్నకి పిత్రార్జితం లేదు. పెద్దచదువూలేదు. ఉద్యోగమూలేదు. భూమాతనే నమ్ముకుని కమతం చేస్తూ, పొదుపు చేస్తూ భూస్వామికి లాభం చూపుతూ, నమ్మకస్తుడై పెద్దవాడౌతూ, భూమిని సంపాదించి, స్వంత సేద్యం చేస్తూ భూస్వామి అయినాడు, పిల్లనిచ్చినమామ యేమీ యివ్వలేదు తన భూమినీ, భార్యను సంతతినీ మానేజ్ చేసుకుంటూ భార్యకోసమని యిల్లు కట్టిస్తున్నా దేహీ అనలేదు. కాయకష్టం చేసుకుంటూనే చేయగలిగిన సాయం యితరులకు చేస్తునే భూమిని కాపాడుకున్నాడు, తన తమ్ముడు రైల్వేవుద్యోగి గుండెపోటు వచ్చి పోగా, తమ్ముని భార్యవేపు వారు భాగాలు పంచమన్నారు. పత్రాలులేవు మాటనిలకడే ముఖ్యం విధికితల ఒగ్గి, తమ్ముని కుటుంబం నిరాధార మౌతుందని ఆలోచించి, తగాయిదా, వైరమూ కోర్టు అనేవాటిని ఆపి, బాంధవ్యమే నిలిపి భాగం పంచి యిచ్చేశాడు.

అట్టి మాతండ్రి తన తరువాత హక్కుదారు తనభార్యేనని మరణ శాసనం వ్రాశాడు కనక యీలోగిలీ మాఅమ్మది. ఆమె తనచూపు మందగించకముందు, యీయిల్లు తన కొడుకులకే చెందాలని, మరణశాసనం వ్రాయించి సంతకం చేసింది. సంతకాలున్నాయి. ఇదుగో వీలునామా, అని చూపాడు

కనక యీలోగిలిలో మాఅన్నకూ నాకు భాగమున్నది. మాఅన్న తన భాగం అమ్మివంచి వేయచ్చు, పోతే నావంతు భాగం నేను అమ్మను ఇది నాతండ్రి యిల్లు కష్టార్జితం నా

భాగం పంచి నాకివ్వాలి దానిలో నేనూ, మాఅమ్మా మా అన్నా వుంటాము చట్టప్రకారం నాకుహక్కు వున్నది. నేనూ మా తండ్రిలాగే భూమాతనే నమ్ముతాను డబ్బును, నమ్మను లక్ష్మి నడిచిపోతుంది.

పోతే ఒకనాడిది సమిష్టి కుటుంబం ఇల్లు అద్దెకివ్వాలనే ఆలోచనతోగానీ, భాగాలు పంచుకుందామనే ఆలోచనతో వీలుగాగానీ కట్టించలేదు, కలసివుంటే కలదుసుఖం అని నమ్మి కట్టించాడు ఇంటిపన్నూ యింటిరిపేర్లూ మానాన్నే చూశాడు ఆయనతర్వాత మాఅన్న చూశాడు మానాన్న తమ్ము నివేపువారు మరీ అన్యాయమని భయపడ్డారేమో, భూమి పంచమన్నారుగానీ యిల్లు పంచమనలేదు ఇప్పుడు మీకా ఆలోచన వచ్చింది-నచ్చింది, కనక సమర్థులైతే కోనేవారిని నేడే తోడ్కొని రండి భాగాలు పంచండి నాభాగం మాఅమ్మా భాగం, మాఅన్న భాగం వదలాలి అంతేగాక కొనేవారు యిల్లు భాగాలు చేసేందుకు వీలుగాలేదుగనక, భాగాలకు ధరకట్టి డబ్బియిస్తే తీసుకుంటాము, యిల్లు అక్కర్లేదు అన్నారను కోండి, మేమిద్దర మన్నదమ్ములం కొంటాము. కానిడబ్బు అం చెలంచెలమీద కొంచెం కొంచెం చెల్లిస్తాము. మీకిక యీ ఇంట్లో నివసించే హక్కు వుండదు. వెళ్ళిపోవాలి, ఇది యెవరి యిల్లో వారిని వీధిలో నిలబెట్టాలనే ఆలోచన వచ్చినవారు వీధిలో నిల బడతారు, నేను బతికి వున్నాన్నాళ్లూ! యీ యింట్లో నాతల్లీ అన్నా వుంటారు. నేను నాతండ్రియిల్లు అమ్మను. నాపేరే గౌతమ్, అంటూనే లేచి నిలబడ్డాడు గౌతమ్ దాతర్వాత మీకు చెందదు. నేను యెవరికి చెందాలని మరణ శాసనం వ్రాయి

స్తానో వారికే చెందుతుంది. భాగాలు అమ్ముకోగా ఒక్కొక్కరి చేతులో యెంతెంత వడుతుంది? అదెన్నాళ్లువస్తుంది? అదసలు వంటబడుతుందా? అనేది నిడిలిమీద తేలుతుంది. నేను అర్థ శతాబ్దం చూశాను అనుభవం మీదే అంటున్నాడు.

ఇరుగో న్యాయవేత్తలు, కొనేవారిని తెచ్చారా? తేగలరా? సమర్థత వున్నదా? నాతండ్రి యిల్లుకొనే కోరికగలవాడు న్నాడా యీసభలో చూడాలి నాతల్లిని వీధిలో నిలబెట్టివాడు న్నాడా? మొదట యీవూళ్లో స్థిరపడింది నాతండ్రే తక్కిన వారు స్థిరపడేందుకు తోడ్పాటుయిచ్చిందాయనే అంతకంతకూ గొంతుపెద్దదైంది గాలికి మీదవున్నవుత్తరీయం బావుటాలాగా లేచింది.

ఆవిధంగా తన క్రిడెన్షియల్స్ ప్రూవ్ చేశాడు గౌతమ్.

-✻✻-